


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట
బుధవారం 25 ఫిబ్రవరి 2026 పేజీలు 8

# జడ్పీటీసి, ఎంపిటిసి ఎన్నికలు వాయిదా..!




## బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం నిర్ణయం కోసం ఎదురుచూపు

### కేంద్రం తేల్చాకే ఎన్నికలు నిర్వహించే అవకాశం

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
తెలంగాణలో జెడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికలు ఇప్పట్లో జరిగే సూచనలు కనిపించడం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్నందున, దానిపై స్పష్టత వచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లుతెలుస్తోంది. కాంగ్రెస్ ఇటీవల రాష్ట్రంలో జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. ఉమ్మడి జిల్లాలోని సూ ర్యాపేట జిల్లాలో 486 గ్రామ పంచాయతీలకు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427, నల్గొండ జిల్లాలో 866 గ్రామ పంచాయతీలకు జరిగే ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది, గ్రామపంచాయతీ లతో పాటు వార్డులో కూడా విజయకేతనం ఎగరవేసింది. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు మిర్యాలగూడ, హాలియా, నందికొండ, దేవరకొండ, చండూర్, చిట్యాల, సూర్యాపేట, తిరుమలగిరి, కోదాడ ,హుజూర్ నగర్, నేరేడుచర్ల, భువనగిరి, ఆలేరు, మోత్కూర్, యాదగిరిగుట్ట, భూదాన్ పోచంపల్లి, చౌటుప్పల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇదే ఉత్సాహంతో కాంగ్రెస్ శ్రేణులు జడ్పీటిసి, ఎంపిటిసి స్థానాల్లో కూడా విజయం సాధించాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్న తరుణంలో జెడ్పిటిసి, పి టి సి ఎన్నికలు కేంద్రం నుండి బీసీల రిజర్వేషన్ అనుమతి వచ్చిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి సర్కార్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో జడ్పీటిసి, ఎంపీటీసీ ఎన్నికలను వాయిదా వేయాలని క్యాబినెట్లో చర్చించినట్లు సమాచారం.

# నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

## పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## జిల్లాలో 45 పరీక్ష కేంద్రాలు ఏర్పాట్లు

## హాజరుకానున్న 27018 మంది విద్యార్థులు

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నేటి నుండి మార్చి 18 వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాణా, ఇంటర్ విద్య శాఖ కమిషనర్ కృష్ణాదిత్యలతో కలిసి హైదరాబాద్ నుండి ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షల ఏర్పాట్లపై మాట్లాడుతూ బుధవారం నుండి మార్చి 18 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు 45 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం, జనరల్ ,ఒకేషనల్ విద్యార్థులు కలుపుకొని 27018 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.ఎలాంటి (మిగతావార్త 2వ పేజీలో )

# ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలి



## వచ్చే నెలలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశాలు

## రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 2,160 ఇండ్లను ఒకే చోట నిర్మాణం

## మార్చి మొదటి వారంలో సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం

## పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

## రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర చరిత్రలో ఒకే చోట 2,160 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి పేదలకు అందిస్తున్నామని పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం హుజూర్ నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో 125 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల ప్లాట్లను రాష్ట్ర హోజింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పరిశీలించారు ..అనంతరం మంత్రి క్యాంప్ ఆఫీస్ లోఏర్పాటు చేసిన మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2011లో నాడు గృహ నిర్మాణశాఖమంత్రి గా ఉన్న సమయంలో హుజూర్ నగర్ నియోజకవర్గంలో (మిగతావార్త 2వ పేజీలో )

# పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## అగ్ని ప్రమాదాలు పేలుళ్ళు జరిగితే కంపెనీ యజమాన్యాలపై చర్యలు తీసుకుంటాం

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు,ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ తో కలసి పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు ను నివారించేందుకు తీసుకోవలిసిన చర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ జిల్లాలోని కర్మాగారాలు పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు, పేలుళ్లను నివారించేందుకు తీసుకోవాల్సిన నివారణ చర్యలపై సమీక్షించారు జిల్లాలోని రసాయన, బల్క్ డ్రగ్స్ మరియు ప్రమాదకర కర్మాగారాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. కార్మికుల ప్రాణాల రక్షణే ప్రధాన లక్ష్యంగా, పరిశ్రమలు కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి సంఘటనలు జరగకుండా చూడాలన్నారు , భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు.అగ్ని ప్రమాదాలు మరియు పేలుళ్ల నివారణ చర్యలు, భద్రతా ప్రమాణాల కఠిన గా అమ లు, చేయాలని కార్మికుల ప్రాణ భద్రత అంశాలపై సమగ్రంగా చర్చించి, వాటిని తప్పనిసరిగా అమలు చేయాలని సూ చించారు.జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ ,జిల్లా లో ఏదైనా ప్రమాదం సంభవించిన సందర్భంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని, విషపూరిత వాయు వులు లేదా పొగ వల్ల చుట్టుపక్కల నివాస ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిం చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీ దేవి, డిఐసి రవీందర్, జిల్లా ఫైర్ అధికారి సందేశ్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, నల్గొండ, డ్రగ్ ఇన్స్పెక్టర్లు కృష్ణ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా కార్పొరేషన్‌లో డివిజన్ల అభివృద్ధికి కృషి చేస్తా



**నల్గొండ, మేజర్ న్యూస్:**నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్టీల కతీతంగా అన్ని డివిజన్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య అన్నారు.మంగళవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ లోని బిటిఎస్ దుర్గా కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులను, స్థానిక కార్పొరేటర్ పున్న జ్ఞానేశ్వరి గణేష్, 22వ డివిజన్ కార్పొరేటర్ అమీనా ఫర్హానా సమద్ దంపతులను అంబేద్కర్ భవన్ లో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆరు నెలలలో డివిజన్లోని అన్ని కాలనీలకు 24 గంటలు తాగునీరు సరఫరా అయ్యే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలి పారు. ఈ కాలనీకి సంబంధించి కలెక్టరేట్ సమీపంలో ఉన్న స్మశాన వాటికకు రోడ్డు వేయి స్తానని హామీ ఇచ్చారు. డివిజన్లో ఏ సమస్య ఉన్న తన దృష్టికి, స్థానిక కార్పొరేటర్ దృష్టికి తీసు కువచ్చిన వెం టనే పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. నల్గొండ మున్సిపల్ కార్పొ రేషన్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసుకో వడం జరుగుతుందన్నారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను స్మార్ట్ సిటీగా, గ్రీన్ సిటీగా అభివృద్ధి చేసుకొని ఇతర కార్పొరేషన్లకు ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్ర మంలో నీరుడు వెంకట్ రాములు, రావిరాల అంజయ్య, ఎంవిఎల్ వెంకట్రావు, నామ చిన వెంకట్ రాములు, లింగం పిచ్చయ్య, నామ పరమేశ్వర్, ఈసా రపు కృష్ణమూర్తి, రావిరాల రామలచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 14 నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

### జిల్లాలో 109 పరీక్ష కేంద్రాలు
### పరీక్షలకు హాజరుకానున్న
### 19,835మంది విద్యార్థులు
### రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. పదవ తరగతి పరీక్షల ఏర్పాట్ల విషయమై మంగళ వారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా అధికారుల సమన్వయ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9:30 గంట ల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఇందుకుగాను ఆయా శాఖల అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం 5 నిమిషాల సడలింపును ఇచ్చిందని, తర్వాత పరీక్షకు హాజరయ్యే వారిని ఎట్టి పరిస్థితులలో అనుమతించరని తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు 109 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో రెగ్యులర్, ప్రయివేట్ విద్యార్థులు మొత్తం కలుపుకొని 19835 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాను న్నట్లు ఆయన వెల్లడించారు. పరీక్షల సందర్భంగా ఏలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రధాన ద్వారం వద్ద తనిఖీకి మనుషులను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి సెల్



ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించడం జరగదని, అందువల్ల పరీక్ష కేంద్రం వద్ద క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రం పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయా లని అన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్షలను దృష్టిలో ఉంచుకుని అవస రమైన బస్సులు నిర్వహించాలని, విద్యుత్ అధికారులు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పంచాయతీ అధికారి శానిటేషన్ చూడాలని, మిషన్ భగీరథ అధికారులు తాగునీరు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ ప్రథమ చికిత్స సౌకర్యాలతో ఏఎన్ ఎం లను ఏర్పాటు చేయాలని, పరీక్షలు జరిగే రోజున చుట్టుపక్కల ఉండే జిరాక్స్ కేంద్రాలు అన్ని మూసివేయాలని, పరీక్షలు జరిగే రోజున మధ్యా హ్నం 1 గంట వరకు జిరాక్స్ కేంద్రాలను తెరవవద్దని ఆయన కోరా రు. ఆయా శాఖల అధికారులు పరీక్ష కేంద్రాలను ముందే సందర్శించి అవసం మైన ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## పాడి పశువుల ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చు



**తుర్కపల్లి , మేజర్ న్యూస్:** పాడి పశువుల ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని రాజపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 విభాగం విద్యార్థులు క్యాంపును నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ పాడి పశువుల ద్వారా ఎలా ఆదాయాన్ని పొందవచ్చని, వాటి పాల ఉత్పత్తిని పెంచవచ్చునని, పశువుల ఉత్పత్తిని పెంచవచ్చని, పశు వులకు ఎటువంటి మేత వేయడం ద్వారా అధిక లాభాలు దిగుబడి వస్తాయని రైతులకు వివరించారు. రైతుల సమస్యలను, సందేహాలను అడిగి పరిష్కార మార్గాన్ని పొందే విధంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ కనక బాలరాజు ,వాలంటీర్స్, రైతులు పాల్గొన్నారు

## బ్రహ్మోత్సవాలకు రూ.10వేలు విరాళం



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్ :**గుర్రంపోడ్ మండల కేంద్రంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి నవమ వార్షికోత్సవ కళ్యాణ మహో త్సవం జాతర, బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం మండల కేంద్రం లో గుర్రంపోడు మండల మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి కళ్యాణ మహోత్సవం నిమిత్తం 10,000 రూపాయల విరాళాన్ని అంద జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలలో దేవాలయాల వార్షికోత్సవాల నిర్వహణ అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ జాల పెద్ద సత్తయ్య యాదవ్, వైస్ చైర్మన్ వెలుగు బిక్షం, దేవాలయ కమిటీ సభ్యులు పోలేపల్లి భద్రయ్య, మేడి వెంకన్న,రావుల సైదులు(ఆర్.ఎస్)గౌడ్,తగుళ్ల వెంకటయ్య, కమతం శ్రీనివాస్ రెడ్డి,ఇటికాల శేషయ్య,వెలుగు జలంధర్,పోలేపల్లి నరసింహ, పోలేపల్లి లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, రైస్ మిల్లులో పనిచేసే వారికి ఆశ్ర యం కల్పించాలన్న లక్ష్యంతో 110 ఎకరాల దేవాలయ భూములను మార్కెట్ రేటుకి కొనుగోలు చేసి పనులు ప్రారంభించడం జరిగిందని కానీ రాష్ట్ర విభజన తర్వాత ఆనాటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పను లను మధ్యలోనే నిలిపివేసి డంపింగ్ యార్డ్ మాదిరిగా మార్చిందని మండి పడ్డారు. తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 14 సంవత్సరాల నా పట్టుదల , కృషి ఆకాంక్షలతో తిరుగి పనులను ప్రారంభించి ప్రాజెక్టును పూర్తిచేసి పేద ప్రజలకు అందించడం నా చిరకాల స్వప్నం నెరవేరు తుందన్నారు. దీనిని నా అదృష్టంగా భావిస్తున్నానని, 1 ప్లాట్ కు రూ. 6 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని ఒక్క ఫ్లాట్ విస్తీర్ణం 325 స్క్వేర్ ఫీట్ ఉం టుందని వివరించారు. రూ.75కోట్లతో అంతర్గత రోడ్లు, ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ కొరకు ప్రభుత్వం నుండి మంజూరు చేయించి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించినట్లు వెల్లడించారు. మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మొదటి విడతలో హుజూర్ నగర్ లోకల్ లో ఇండ్లు లేని వారికి, నిరుపేదలు, తెల్ల రేషన్ కార్డు కలిగిన 1000 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయుటకు ఏర్పా ట్లు చేస్తున్నామని ప్రకటించారు. రెండవ విడతలో హుజూర్ నగర్ నియోజకవర్గంలోని పేదలకు అందించడం జరుగుతుందని ఎంపిక ప్రక్రి యలో ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్, తాసిల్దార్ లు పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎంపిక విషయంలో ఎలాంటి అవినీతికి, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ విలేకరుల సమా వేశంలో ఎస్పీ కే నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించేందుకుగాను సంబంధిత అధికారులతో ఇది వరకే సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు, ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజ రయ్యే విద్యార్థులకు ప్రభుత్వం 5 నిమిషాల సడలింపు ఇచ్చిందని, 5 నిమిషాల తర్వాత ప్రధాన గేట్లు మూసి వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా అన్ని పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ తో పాటు, తాగునీరు, నిరంతరాయ విద్యుత్తు సరఫరా చేయాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎల క్ట్రానిక్ వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం జరగదని, పరీక్ష విధులు నిర్వహించే వారికి గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుం దని, పరీక్షల సందర్భంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ తో పాటు, సిట్టింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల సందర్భంగా హెల్ప్ లైన్ ఏర్పా టు చేశామని, పరీక్షలకు సంబంధించి హెల్ప్ లైన్ నెంబర్ 9848309 004 కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు. పరీక్షల సందర్భం గా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఆయా శాఖల అధికారులు ప్రత్యేకించి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అధికారులు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, మెడికల్ అండ్ హెల్త్ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రం పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ చట్టం అమలు చేయాలని, పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రం చుట్టుపక్కల జిరాక్స్ కేంద్రాలన్నీ మూసివేయాలని ఆయన ఆదేశించారు. ఇంటర్ పరీక్షలకు 45 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 45 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమిం చడంజరిగిందని వెల్లడించారు.జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు, అలాగే వచ్చే నెల 14 నుండి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి కృష్ణారావు ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పారదర్శకంగా,సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ంవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి , జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, డిఈఓ బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు, ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## నల్గొండ ట్రైనింగ్ శిక్షణ కేంద్రంలో సర్పంచులు

**చింతపల్లి ,మేజర్ న్యూస్:** నూతనంగా ఎన్నికైన చింతపల్లి మండలంలోని 36 మంది సర్పంచులు నల్గొండలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటి రోజు ఉత్సాహంగా పాల్గొన్నట్టు సర్పంచులు తెలిపారు.

## జోరుగా ఇసుక దందా..! రాత్రి సమయంలో ఆర్డర్లపై ఇసుక తరలింపు..





### ప్యాకేజీ నెంబర్ 7లో ఏం జరుగుతుంది...?

**మర్రిగూడ, మేజర్‌న్యూస్:** శివన్నగూడ ప్రాజెక్టు అక్రమార్కులకు అక్షయ పాత్రగా మారిందా.? ప్రజల త్యాగం ఎవరికి కాసుల వర్షం కురిపిస్తుంది.? నాలుగు గ్రామాల త్యాగ ఫలితంతో 14.5 టిఎంసి సామర్థ్యం గల శివన్నగూడ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే మును గోడు నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుంది. 3.50 లక్షల పైచిలుకు ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా శివన్నగూడ ప్రాజెక్టు నిర్మిత మవుతుంది. నిజానికి అందులో దొరికే వనరులు అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తుంది. ప్రాజెక్టు వెనుక భాగం ప్యాకేజ్ నెంబర్ 7లో రాత్రి సమయంలో ఇసుక దందా జోరుగా నడుస్తోంది. ప్రైవేట్ వ్యక్తులు ప్రాజెక్టు పై పాగా వేసి ప్రైవేట్ టిప్పర్లతో ప్రకృతి సంపదను దోచుకుంటూ లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారు. ఏడవ ప్యాకేజీ సంబంధిత కాంట్రాక్టర్కు తెలియకుండా ప్రైవేటు వ్యక్తులు మండలాలు దాటి ఆర్డర్లపై ఇసుక తరలి స్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. బిల్లులు రాక కాంట్రాక్టర్ నిర్మాణ పనులు నిలిపివేయడంతో ప్రైవేటు టిప్పర్ల హవా జోరుగా నడుస్తోంది. ఇసుక, మట్టి నచ్చిన రేట్లతో కస్టమర్లకు వలవేస్తున్నారు. నిఘా వర్గ లోపం తోనే ప్రైవేటు వ్యక్తులు ఇసుక మాఫియాకు తెర లేపుతున్నారన్నది జగమె రిగిన సత్యం. అధికారులు స్పందించి ప్రైవేటు మాఫియాకు అడ్డుకట్ట వేయా లని మండల ప్రజలు కోరుతున్నారు.

## సోమేశ్వర స్వామి రథోత్సవం ప్రారంభం



**నల్గొండ/గట్టుపల్, మేజర్ న్యూస్:** ఈ నెల 22, 23, 24 తేదీలలో గట్టు పల్ మండలం అంతంపేట గ్రామం సోమరాజు గూడ లో మూడవ రోజైన మంగళవారం సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం నూ తన రథోత్సవాన్ని ఇందుర్తి వాస్తవ్యులు కుంభం సత్యనారాయణ రెడ్డి నూతన రథోత్సవాన్ని ప్రారంభించారు. అంతంపేట, సోమరాజు గూడ తో పాటు అనేక గ్రామాల నుండి భక్తులు తండోపతండాలుగా కదిలి దేవునిపై ఉన్న భక్తి భావంతో పెద్ద సంఖ్యలో పాల్గొని సోమేశ్వర స్వామిని దర్శనం చేసుకొని స్వామివారితీర్థప్రసాదాలను స్వీకరించారు. ప్రతిసంవత్సరం సోమ రాజుగూడలో పెద్ద ఎత్తున సోమేశ్వర స్వామి ఉత్సవాలను నిర్వహించేం దుకు ఎన్నారై కుంభం. శ్రీనివాస్ రెడ్డి కృషి చేయాలని గ్రామస్తులు, భక్తులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్య క్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, గట్టుప్పల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నామిని జగన్నాథం, ఎస్సై సంజీవరెడ్డి, శ్రీశైలం గౌడ్, రాచమల్ల వెంకట రెడ్డి, దేవాలయం చైర్మన్ మాడుగుల నవీన్, పూసపాటి శంకరప్ప, ఓసి రెడ్డి రామిరెడ్డి, సిరప్ శేఖర్ రెడ్డితో పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం



కోదాడ, మేజర్ న్యూస్: కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో 186వ మంగళవారం పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి, కౌన్సిలర్లు పాల్గొని ప్రారంభించారు. అంతకుముందు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లా డుతూ స్వామివారి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి మంగళవారం వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న దేవాలయ కమిటీ సభ్యు లకు, సహకరిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆల య కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య కమిటీ సభ్యులతో కలిసి మున్సి పల్ చైర్మన్‌గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన కుసుమ బాబు, వైస్ చైర్మన్ మల్లేశ్వరి, స్థానిక కౌన్సిలర్ పద్మావతి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు సుబ్బా రావు, తూణం కృష్ణలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ జూకూరి సంజీవ్ కుమార్,జూకూరి విజయ ,అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు, సెక్రటరీ తిరుపతయ్య, బ్యాటరీ చారి, వీరేపల్లి రామారావు ,చందా నిర్మల, వివిఎన్ఎస్ కుమార్, పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు

**తుర్కపల్లి , మేజర్ న్యూస్:**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని ఎస్సై తకియోద్దీన్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో ఆయన వివరాలు తెలుపుతూ డిసెంబర్ 11న గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి దశ సందర్భంగా తుర్కపల్లి మండలం ధర్మారం గ్రామంలో పోలింగ్ లెక్కింపు కేంద్రంలో లెక్కింపు ప్రక్రి య పూర్తయిన తర్వాత కొంతమంది వ్యక్తులు చట్ట విరుద్ధంగా గుంపులుగా గుమ్మికూడి తిరిగి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ పోలింగ్ లెక్కింపు కేంద్రంపై దాడి చేయడానికి ప్రయత్నించి పోలీసులపై రాళ్లు రువ్వి భయాందోళన సృష్టించి ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించి, ప్రజా శాంతికి భంగం కలిగించారని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం మంగళవారం 8 మంది నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు తెలిపారు.

## ముగిసిన దర్గా, మక్కా మహేశ్వర స్వామి ఉత్సవాలు



చింతపల్లి మేజర్ న్యూస్, చింతపల్లి: మండలంలోని పీకే మల్లేపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. 57 వ ఉర్సు సందర్భంగా ఈ సంవత్సరము భారీ ఏర్పాట్లు చేశారు . అన్న దానానికి సుమారు 50 వేల మంది వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మూడు రోజుల బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చిన భక్తులకు దర్గా ముత్తావలి చాంద్ పాషా, కమిటీ సభ్యులు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గతమూడు రోజులుగా సుమారు లక్షమంది దర్గాను దర్శించుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. చివరి రోజు భక్తులు పోటెత్తారు. ముక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యులతో వచ్చి దర్గాను సందర్శించి, అనంత రము కొండపైన ఉన్న మక్కా మహేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈఉత్సవాల సందర్భంగా పలు ప్రముఖులుహాజర య్యారు. ఎమ్మెల్యే బాలు నాయక్,మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ సత్యం, పల్లా. నరసింహారెడ్డి, ఉజ్జిని.యాదగిరిరావు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకు లు కంకణాల .వెంకటరెడ్డి , పలువురు అధికారులు, అనధికారులు పాల్గొ న్నారు.. స్వర్గీయ లతీఫ్ షాప్ కుటుంబ సభ్యులు, దర్గా కమిటీ చైర్మన్ కె.వి రమేష్ రాజు, కమిటీ సభ్యులు చాంద్‌పాషా, యూసుఫ్ పాషా, పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ తిరిగి అప్పగించిన పోలీసులు



**రాజపేట,మేజర్ న్యూస్ :**ఇటీవల మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడికి సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో మొబైల్ ఫోన్ అందజేసినట్లు రాజపేట ఎస్సై లింగారెడ్డి తెలిపారు. ఆలేరు మండలం రాజానగ రం గ్రామానికి చెందిన గుం డ్రాజు ప్రశాంత్ రాజు రాజే ఎట మండల పరిధిలో తన మొ బైల్ ఫోన్ పోయిందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని. రికవరీ చేసిన మొ బైల్ ఫోన్ మంగళవారం రాజపేట పోలీస్ స్టేషన్లో అందజేశామని తెలి పారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ. ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోయిన, దొంగతనానికి గురైన వెంటనే తమవద్ద ఉన్న ఆధారాలతో సీఈఐ ఆర్ పోర్టల్ లో తమ వద్ద ఉన్న ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం శోచనీయం



**భువనగిరిప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులతో కార్పొరేట్ వి ద్యాసంస్థలు వెంటనే హాల్ టికెట్స్ జారీ చేయాలనీ జాతీయ బీసీ సంక్షేమ సం ఘంతెలంగాణ రాష్ట్రఉపాధ్యక్షులు మల్లం. వెంకటేశం గౌడ్ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఫీజులు చెల్లించలేదనే సాకుతో హాల్ టికెట్స్ ఇవ్వకుండా విద్యా ర్థులను వారి తల్లీ తండ్రులను మానసిక క్షోభ కి గురి చేస్తున్నారని ఇలా చేయడం దారుణమని మామూలుగానే పరీక్షలు దగ్గర పడుతున్నాయంటే విద్యార్థులలో ఒకరకమైన మానసికంగా ఆందోళన లు ఉంటాయని దానికి తోడు హల్ టికెట్స్ ఆపి భయందోలానాలకి గురి చేయడం దారుణం అన్నారు ఇట్టి విషయాలపై విద్యా శాఖ అధికారులు తక్షణమే స్పందించక పోవడానికి కారణం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రి లేకపోవడం దారుణమని వెంటనే ముఖ్యమంత్రి స్పందించి కార్పొరేట్ విద్యా సంస్థల ఆగదాలకి అడ్డుకట్ట వేయాలని లేదంటే మా జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సంస్థల ను ముట్టడిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపి నాధన్ కట్టేకోలా, పందుల రాజు శ్రీను,సుధాకర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షకు ఏర్పాట్లు సిద్ధం
### పరీక్ష వ్రాయనున్న 545 మంది విద్యార్థులు



మోత్కూర్, మేజర్ న్యూస్:మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడు జరిగే మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షకు సంబంధించి ఏర్పాట్లన్ని పూర్తి చేసినట్లు కళాశాల ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, డివో కవిత మంగళవారం తెలిపారు. జనరల్ విభాగంలో తెలుగు, సంస్కృతి, హిందీ విషయాలకు సంబంధించి 417 మంది విద్యార్థులు, ఒకేషనల్ జి ఎఫ్ సి విషయంనకు సంబంధించి 128 మంది, మొత్తం 545 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారని సి ఎస్‌తెలిపారు. స్థానిక ప్రభుత్వజూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు గా, మోత్కూర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, గుండాల మోడల్ స్కూల్, మో త్కూర్, గుండాల, కంచనపల్లి కేజీబీవీ, మంగమ్మ గూడెం గురుకుల పాం శాల విద్యార్థినీలు ఈ పరీక్షా కేంద్రంలోనే పరీక్షలు వ్రాయనున్నట్లు తెలి పారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే పరీక్షలకు 30 నిమిషాల ముందే పరీక్ష కేంద్రమునకు రావాలని కోరారు.

# పది పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలి

**పాఠ్యాంశం పై పట్టు తోని సులువుగా సమాధానం రాయాలి..**
**బట్టికి స్వస్తి చెప్పాలి .. అవగాహనతో పరీక్షలు రాయాలి..**



**కనగల్, మేజర్ న్యూస్:** మార్చి నెలలో 10వ తరగతి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఇంటర్ ప్రాక్టికల్స్ పూర్తికాగా ,పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతున్నాయి. పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో విద్యార్థులకు కొంత ఒత్తిడి అలసట ఆందోళన చికాకు సహజంగా జరుగుతుంటాయి కానీ పరిమితికిమించితే విద్యార్థులకు ఇబ్బందులు తప్పవు.. సన్నదత ఎంత బాగున్నా సరైన జవాబులు రాస్తేనే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. ఇందుకోసం కొన్ని మెలకువలు పాటించాలి. పరీక్షా సమయంలో ఆరోగ్యంతో పాటు అలవాట్లు అభ్యాసనాల్లో కొన్ని మార్పులు చేసుకుంటే పరీక్షలు అనే భయాన్ని దాటియవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. పరీక్షలు అనేది ఒక విషయంపై మనకు గల అవగాహనను సాధన కొలిచే సాధనాలు మాత్రమే. ఉత్తమమైన మార్కులు, ఉత్తీర్ణత , మంచి గ్రేడు దక్కుతుందా? ఇంటిలో ఉన్న వారు కోరి నన్ను మార్కులు వస్తాయా ఇలా చాలా చాలా ఆలోచనలతో విద్యార్థులు సతమతమవుతారు. భయంతో ఏకాగ్రత తగ్గిపోవడం, నిద్రలేమి, ఇలాంటి సమస్యలతో పరీక్ష రోజుఅనుకున్నట్లుగా ప్రతిభచూపలేకపోవడం జరుగుతూ ఉంటుంది. ఇదంతా సాధారణ విషయమే. వీటికి బాగా కష్టపడి చదివే తెలివైన విద్యార్థుల సైతం అతీతులు కారు. సరస్వతి అందరి సొంతం అది సాధన చేస్తేనే సాధ్యం.. ఏదైనా ఒక విషయంలో ప్రతిభ చూపించాలంటే దానిపై అసలు కం గారు లేకపోయినా అది బాగా ఎక్కువైనా ఫలితం అటు ఇటు అవుతుంది. పరీక్షలు అంటే భయం ఉండాలి కానీ కంగారుపడనవసరం లేదు. పాఠ్య పుస్తకం చదివే విధానంలో విద్యార్థులు ప్రశ్నా, జవాబుల రూపంలో చదవకూడదు. ముందు నుంచి పార్టీ అంశాల వారిగా పూర్తిగా చదవాలి. పాఠ్యాంశాన్ని అవగాహన రూపంలో అర్థం చేసుకోవడం పాఠ్యాంశాన్ని అవగాహన రూపంలో అర్థం చేసుకోవడం, తిరిగి నివృత్తి చేసుకోవడం తిరిగి నివృత్తి చేసుకోవడం వీలవుతుంది వీలవుతుంది. అంతేకానీ బట్టి అంతేకానీ బట్టి కొంతకాలం మేరకే గుర్తుంటుంది కొంతకాలం మేరకే గుర్తుం టుంది. బట్టి విధానానికి స్వస్తి పలికి బట్టి విధానానికి స్వస్తి పలికి పాఠ్యాంశం పై పట్టు పాఠ్యాంశం పై పట్టు తో తో పరీక్షలు రాయాల్సి ఉంటుంది. పూర్తిగా పాఠ్యాంశాలు చదివిన తర్వాతే పూర్తిగా పాఠ్యాంశాలు చదివిన తర్వాతే సమాధానాలు సాధన చేయాలి సాధన చేయాలి. పాఠ్య పుస్తకం మొత్తంగా చదువుతుండడంతో ప్రశ్నా సమాధానం పూర్వపరాలు బాగా తెలుస్తాయి పాఠ్యపుష్పం మొత్తంగా చదువుతూ ఉండడంతో ప్రశ్నా సమాధానం పూర్వపరాలు బాగా తెలుస్తాయి. గుర్తుంచుకోవడం గుర్తుంచుకోవడం , జ్ఞప్తికి తెచ్చుకోవడం సులభం అవుతుంది. పరీక్షల సమయంలో బాగా చదివే స్నేహితులతో కలిసి చర్చ పద్ధతిలో చదవడం ద్వారా పరీక్షల సమయంలో బాగా చదివే స్నేహితులతో కలిసి చచ్చే పద్ధతిలో చదవడం ద్వారా వేగంగా వేగంగా నేర్చుకోవచ్చు , సందేహాలను సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు నివృత్తి చేసుకోవచ్చు. దీంతో ఎక్కువ కాలం జ్ఞాపకం ఉంచుకోవడం సులభంజ్ఞాపకం ఉంచుకోవడంసులభం. మాదిరి ప్రశ్నాపత్రాలను ప్రాక్టీస్ చేస్తూ ఉండాలి దీంతో మనం రాసే వేగం సమయం పై అవగాహన కలుగుతుంది. మంచి చక్కటి చేతిరాతతో మంచి మార్కులు సాధించవచ్చు లక్ష్యసాధనతో ఉత్తమ ఫలితాలను పొందవచ్చు, పరీక్షా సమయంలో కొత్త విషయాల జోలికి పోకుండా ఉన్న వాటినే ప్రాక్టీస్ చేస్తూ ఉండాలి. రిక్షా సమయంలోటీవీలు, మొబైల్ వాడవద్దు అవి ఏకాగ్రతను దెబ్బతీస్తాయి. పరీక్షలు అంటే భయపడేవారు ఉపాధ్యాయులు, మానసిక నిపుణుల సలహాలు తీసుకోవాలి. పరీక్షల్లో చేతిరాత అత్యంత ముఖ్యం పరీక్షలను దివ్యవారికి అర్థమయ్యేలా ఉండాలి. పదాల పదాల మధ్య వాక్యాల పేరాల మధ్య తగినంత దూరం పాటించాలి. కొట్టివేతలు చేయవద్దు నిరంతరం చదువుతూ ఉండకూడదు. ఓసారి ఐదు పది నిమిషాలు విరామం తీసుకోవాలి. శరీరానికి తగినంత విశ్రాంతి, నిద్ర,మంచినీరు ఎంతోఉపయోగ పడుతుంది. తెల్లవారుజామున 4గంటల సమయం నుంచి ప్రశాంతమైన వాతావరణం కలిగి ఉంటుంది అప్పుడు విద్యార్థులు చదువుతూ ఉండాలి. అందుకు అనుగుణంగా మంచిమార్కులు సాధించడం సులభతరం అవుతుంది.

**ప్రతిభకు పోషకాహారం ఎంతో ఉపయోగం.. వైద్యాధికారి రామకృష్ణ...**

పరీక్షా సమయంలో ఆరోగ్య సంరక్షణకు ఎంతో ప్రాధాన్యం ఇవ్వాలి, పరీక్షలకు ఉన్న స్వల్ప సమయం చాలా కీలకం. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే మెరుగని ఫలితాలు సాధిస్తారు. పిల్లల ఆరోగ్యం ఆహార అలవాటులను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరీక్షించాలి. పౌష్టికాహారంతో పాటు ఒత్తిడి, భయం లేకుండా చురుకుగా ఉండడంతో ఆశించిన లక్ష్యాలను చేరుకోవచ్చని వివరించారు. మార్కుల కోసం రాత్రంతా చదవవద్దు. నిద్రలేమీ తో అలసట, నీరసం ఏర్పడుతుంది. కాలాన్ని వృధా చేయకుండా రోజుకు కనీసం 6 నుంచి 8 సమయాల్ని నిద్రకు వెచ్చించాలి. రోజు సరిపడా నీరు తాగాలి ,ఏకాగ్రత కోసం ప్రోటీన్లు, పండ్లు, కూరగాయలు ఇతర చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవాలి. ఒత్తిడి, భయము, ఉన్నప్పుడు స్నేహితులతో కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఉండాలి. ముఖ్యంగా జంక్ ఫుడ్ కు అలవాటు పడి శరీరానికి అవసరమైన నీరు తాగడం లేదు. ఫలితంగా రక్త శుద్ధికరణ సక్రమంగా లేక రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిపారు. పౌష్టికాహారం తీసుకుంటే మెదడు చురుకుగా పనిచేస్తుంది ఆర్థిక స్తోమతను బట్టి పిల్లలకు ఉదయం, సాయంత్రం పాలు ,గుడ్లు ఇవ్వాలి, ఆకుకూరలు తప్పనిసరి ఆహారంగా తీసుకోవాలి.

**ఉపాధ్యాయుల సూచనలను పాటించాలి.. (కనగల్ హై స్కూల్)**
**ప్రధానోపాధ్యాయురాలు... సృజనకుమారి**

ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు సలహాలను పరీక్షల సమయాల్లో తప్పక పాటించాలి. ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకుంటూ సబ్జెక్టుల వారిగా సమయానుకూ లంగా చదువుతూ ఉండాలి. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు కష్టపడి చదవాలి, ఇష్టంగా చదవాలి. ప్రాక్టీస్ పేపర్లను ఎక్కువగా చూస్తూ ఉండాలి. దీంతో పరీక్షల్లో విద్యార్థులు పొందిన అనుభవాలు వార్షిక పరీక్షలకు ఉపకరిస్తాయి.. సబ్జెక్టుల వారిగా సమయాన్ని కేటాయించి చదువుతూ ఉండాలి.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుల ముఖ్య సమావేశం



**వలిగొండ, మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలో శివసాయి ఫంక్షన్ హాల్ లో వలిగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన మండల యువజన కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ ప్రవీణ్, భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు వాసుదేవ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్, తదితరులు సమావేశానికి హాజరైనారు. అనంతరం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన ద్వారా కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తున్న వివిధ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు లబ్ది చేకుతుందని అదేవిధంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పథకాల ద్వారా భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అయిన అన్నారు. రానున్న రోజులలో మండల పరిధిలోని ప్రతి గ్రామంలో యువజన కాంగ్రెస్ పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామని అదే విధం గా కాంగ్రేస్ పార్టీని బలోపేతం చేసి ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికలలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడాని తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీశైలం, దేవేందర్ అసెంబ్లీ యూత్ ఉపాధ్యక్షులు బాలు, ప్రధాన కార్యదర్శులు నవీన్, ఉదయ్, గణేష్ మండల యూత్ ఉపాధ్యక్షులు మహిపాల్, ప్రధాన కార్యదర్శి సాయి, మధు, శ్రీకాంత్, అరుణ్, వినయ్, బాలు, మురళి, వంశీ, విన్ను, బాలు, రవి, నవీన్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన భక్తులు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** సోలాపూర్ ప్రాంతానికి చెందిన భక్తులు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. చాట్ల పైథాని సెంటర్ సోలాపూర్ కు చెందిన వెంకటేష్ చాట్ల, పుష్ప చాట్ల, నిషా గడ్డం తదితరులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఈవో భవాని శంకర్కు పట్టవస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారికి అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. చాట్ల పైథాని సెంటర్ వీరు గత 15 సంవత్సరాల నుండి బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నామని అన్నారు. వీరి వెంట స్థానిక నాయకులు వడ్లోజు వెంకటేష్ ఉన్నారు.

## కోదాడలో ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు



**కోదాడ, మేజర్ న్యూస్:** ప్రపంచానికి అక్షర జ్ఞానాన్ని పంచేందుకు ప్రింటింగ్ ప్రెస్ యంత్రాన్ని కనిపెట్టిన జాన్ గూటెన్ బర్గ్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ప్రింటర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రింటింగ్ ప్రెస్ ను కనుగొన్న గూటెన్ బర్గ్ చిత్రపటానికి అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజ అభివృద్ధిలో ముద్రణ రంగం కీలక పాత్ర పోషిస్తోందని,.ప్రింటింగ్ ప్రెస్ రంగంపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, ప్రతి ఒక్కరూ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, కోశాధికారి చంద్రారెడ్డి, సంఘ సభ్యులు సాయి సిరి రమేష్, వెంకటేశ్వరరావు సుంకు శ్రీను, దాసరి శ్రీను, జీవన్, శరత్, సురేష్, సైదులు, కన్నయ్య, చారి,రమేష్, శన్ను తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్, వైస్ చైర్మన్ లకు సన్మానం



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల ప్రెస్ క్లబ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డిలను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. నేరేడుచర్ల ప్రజలకు మంచి సుపరిపాలన అందించాలని కోరారు కౌన్సిలర్లు పోలిశెట్టి లక్ష్మణ్ కలీం లకు శాలువతో తస్కరించి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ప్రెస్క్లబ్ గౌ రవ సలహాదారులు సుంకర క్రాంతి కుమార్ నేరేడుచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొప్పు రామకృష్ణ గౌడ్ ప్రధాన కార్యదర్శి ఊట్కూరు సైదులు సహాయ కార్య దర్శి రాపోలు సైదులు సంక బుడ్డి సురేష్ మెడిసిన్ మెట్ల సతీష్ పాల్గొన్నారు.

## ఘనంగా జల బిందెల కార్యక్రమం



**చింతలపాలెం, మేజర్ న్యూస్:** శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి, అంకమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా నిర్వహించిన జల బిందెల కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సాంప్రదాయ వస్త్రధారణలో మహిళలు బిందెలలో జలాలను మోసుకుంటూ శోభాయాత్రగా దేవాలయానికి చేరుకున్నారు. గ్రామ వీధులంతా భక్తి గీతాలు, మంగళ వాయిద్యాలతో మార్మోగాయి. ఈ జలబిందెల కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బస్వపూర్ రిజర్వాయర్ కట్ట పనులు నిలిపివేత

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని బిఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో బస్వపూర్ రిజర్వాయర్ పనులు అడ్డుకొని నిలిపివేయడం జరిగింది.యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిమండలంలో బస్వాపురంరిజర్వాయర్లలో ముంపునకు గురవుతున్న బిఎన్ తిమ్మాపురం నిర్వాసితులము పత్రిక సోదరులకు తెలియజేయునది ఏమనగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మన తెలంగాణ ప్రాంతంలో నీటి కష్టాలను దృష్టిలో పెట్టుకొని అప్పటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 2007 సంవత్సరంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించారు అందులో భాగంగా 16వ ప్యాకేజీ కింద బస్వాపురం రిజర్వాయర్ ను 0.8 టిఎంసిగా నిర్మించాలని ప్రతిపాదించి ప్రారంభించారు తదనంతరం 2012 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంతో అప్పటి ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు  భవిష్యత్తు తరాల కోసం ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలు పెంచి కాలేశ్వరం ప్రాజెక్టుగా పేరు మార్చి 16వ ప్యాకేజీ కింద ఉన్న బస్వాపురం రిజర్వాయర్ ను 11 టిఎంసిలకు పెంచి పనులు ప్రారంభించారు ప్రాజెక్టు పనులు ప్రారంభమై సుమారు 18 సంవత్సరాలు అవుతున్నది బస్వాపురం రిజర్వాయర్ లో మా బిఎన్ తిమ్మాపురం గ్రామ పంట పొలాలు  మా ఇండ్లు పూర్తిగా ముంపునకు గురవుతున్నాయని మా గ్రామస్తులందరం తీవ్ర మనోవేదనతో 18 సంవత్సరాలుగా మాకు రావాల్సిన నష్టపరిహారాల కోసం పోరాడుతున్నాం. ఈ పోరాటం చేసే సమయంలో మా గ్రామ నిర్వాసితులు తీవ్ర మనోవేదనకు గురై కొందరు గుండె పోటుతో మరణించారు. కొందరు యువకులు నష్టపరిహారం రావడంలేదని పెళ్లిళ్లు కావడంలేదని కొందరు యువకులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ రిజర్వాయర్ లో మా గ్రామ భూములు సుమారుగా 1862 ఎకరాలు మా తాత ముత్తాతల నాటి నుండి మేము నిర్మించుకున్న మా స్థిర నివాసాలు ఇండ్లు సైతం కోల్పోతున్నాము. మాకు జీవనోపాధి కల్పించే కులవృత్తులపై ఆధారపడి జివేంచే వివిధ రకాల కుల వృతులను సైతం కోల్పోతున్నాం. ఆర్‌డఆర్ ప్యాకేజి రానటువంటి అర్హులైన యువతీ యువకులకు ఆర్‌డఆర్ ప్యాకేజి ఇవ్వాలి.జీవనోపాధి కోసం వలవెళ్లిన వలస కార్మికులకు ఆర్‌డఆర్ ప్యాజేజి ఇవ్వాలి. ఈ రిజర్వాయర్ వల్ల కొన్ని వందల గ్రామాలు బాగుపడడమే కాకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లా మొత్తం సస్యశ్యామలం అవుతుంది.ముంపునకు గురవుతున్న ఈ ఒక్క గ్రామానికి నష్టపరిహారాలు చెల్లించడంలో ప్రభుత్వాలు ఎందుకు విఫలం అవుతున్నాయో అర్థం



కావడం లేదు. ఈ ప్రాజెక్టు కోసం త్యాగం చేస్తున్న మా బి ఎన్ తిమ్మాపురం గ్రామానికి రావాల్సిన నష్టపరిహారాలు చెల్లించాలని గత 18 సంవత్సరాలుగా పోరాడుతున్న రావాల్సిన నష్టపరిహారాలు పూర్తిగా రాలేదు మా గ్రామానికి సంబంధించిన ఇండ్ల నష్టపరిహారం మా గ్రామ రైతులకు సంబంధించిన పట్టా కబ్జా భూముల నష్టపరిహారం ఇంకా చెల్లించలేదు. గత ప్రభుత్వం కొంతమేరకు నష్ట పరిహారం చెల్లించిన,పూర్తి స్థాయిలో రాలేదు.స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మన ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రులు ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ రకాల ప్రజాప్రతినిధులు మా గ్రామం పై దయ చూపించి మాకు రావాల్సిన పూర్తి నష్టపరిహారాలకు సంబంధించిన అన్ని విషయాలను  రాష్ట్ర ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మాకు రావాల్సిన నష్టపరిహారం ఇప్పించే విధంగా కృషిచేసి మాకు కేటాయించిన పునరావాస గ్రామంని అన్ని రకాల మౌలిక వసతులతో  అన్ని హంగులతో అభివృద్ధి చేయించగలరని కోరారు మాకు నష్టపరిహారం చెల్లించే వరకు ప్రాజెక్టు పనులు కొనసాగనివ్వమని అన్నారు ఈకార్యక్రమంలో మాజీ సింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి చోక్ల తండా సర్పంచ్ రాజా రాం, ఉపసర్పంచ్ పిన్నెం శ్రీశైలం, మాజీ ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనేయులు,మాజీ సర్పంచ్ పిన్నం లత రాజు అన్నెపు రాములు,రావుల నందు,ఎడ్ల దర్శన్ రెడ్డి,జిన్న మల్లేశం వళ్ళందస్ పరమేష్,దొంకేన అశోక్,పిన్నం నారాయణ, లింగ రెడ్డి,వల్దాస్ రాజు,జిన్న  నర్సింహ,పాండు,శ్రీను,కొండల్,  హరిబాబు,అనిల్,బాబ, మహిపాల్, మహేష్,షబీర్,వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపిటిసిలు,మాజీ వార్డు సభ్యులు,మాజీ ఉప సర్పంచ్ లు భునిర్వాయితుల కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 14 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు లక్ష్యం

**రూ.394 కోట్ల ప్రాజెక్టు సెప్టెంబర్ నాటికి పూర్తి**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**దొండపాడులో రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిశీలన**

**కాపర్ వైర్ చోరీపై కఠిన చర్యలు: డీఎస్పీకి మంత్రి ఆదేశాలు**

**చింతలపాలెం, మేజర్ న్యూస్:**చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో రూ.394 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్  పనులను మంగళవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపరిశీలించారు. ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించిన మంత్రి, పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలపై అధికారులను ప్రశ్నిస్తూ పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తాను మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో ఈ ప్రాంతానికి రాకపోకలే కష్టంగా ఉండేవని గుర్తుచేశారు. గతంలో చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల వల్ల దొండపాడు గ్రామానికి సాగునీరు అందించగలిగామని తెలిపారు. ప్రస్తుతం రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని పంట పొలాలకు నిరంతర సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రూ.394 కోట్లతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేసి, సుమారు 14 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనులు వేగవంతం చేసి గడువు లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రజల సహకారం కూడా అవసరమని మంత్రి స్పష్టం చేశారు. ఓట్ల సమయంలో కాంగ్రెస్ పార్టీకి ఆశించిన స్థాయిలో మద్దతు లభించడం లేదని వ్యాఖ్యానిస్తూ, భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి పథకాలు తీసుకుం



రావాలంటే ప్రజలు అభివృద్ధి పట్ల కట్టుబడి ఉన్న నాయకత్వాన్ని ఎంచుకోవాలని సూచించారు.ఇక శివగంగా లిఫ్ట్ వద్ద కాపర్ వైర్ చోరీ జరిగినట్లు కొంతమంది రైతులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి, అక్కడే ఉన్న డీఎస్పీ శ్రీనివాసరెడ్డికి కేసును త్వరితగతిన చేదించి నిందితులను పట్టుకోవాలని ఆదేశించారు. భద్రతా లోపాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, లిఫ్ట్ వద్ద విధుల్లో ఉన్న గార్డును వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు.లిఫ్ట్ వ్యవస్థల సంరక్షణలో రైతులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని, పరస్పర సమన్వయంతో కమిటీ ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో సీఈ రమేష్ బాబు, డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి,ఈ ఈ రామ కిషోర్,ఏఈ శ్రీనివాస్, తహసిల్దార్ సూరయ్య, ఎస్సై సందీప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి,దేవి రెడ్డి లక్ష్మారెడ్డి,సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య, కొండపల్లి సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన చైర్మన్ కు సన్మానం

భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:భువనగిరి మున్సిపాలిటీ నూతన చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ ను కుంభం కీర్తి రెడ్డి ని ప్రముఖ పాస్టర్ పిన్నింటి స్టాన్లీ పిన్నింటి సరోజనా రెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సామాజిక సమానత్వం,సామాజిక సమతుల్యత, సామాజిక న్యాయం సామాజిక స్పృహ కలిగి ప్రజల హృదయాలలో ఎప్పటికి నిలిచి పోయేవిదంగా నిస్వార్థశీగా మంచి పాలన అందించాలని, మీ పాలనలో ఎలాంటి ప్రకృతి వైపరీ త్యాలు రాకూడదని ఆ దేవుణ్ణి కోరే విదంగా ఆశభావం వ్యక్తం చేశారు.



## ఎమ్మెల్యేని కలిసిన పడమటి సోమారం పాలకవర్గం



బీబీనగర్,మేజర్ న్యూస్: భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని పడమటిసోమారం గ్రామ పాలకవర్గం మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే తో చర్చించారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.ఈ  కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య ఉపసర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్,వార్డు సభ్యులు ఆల్వ లింగారెడ్డి,ఆముదాల సదానందం,ఎండి రేష్మ ఉస్మాన్,దేశం శ్రీనివాస్ గౌడ్,ఆల్వ పుష్పమ్మ బాల్ రెడ్డి,దాసరి నాగలక్ష్మి కృష్ణ,నూనె అమృత రాములు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో స్వామివారికి విశేషంగా సుప్రభాత సేవ



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రాత: కాలంలో అర్చక స్వాములు స్వామివారికి విశేషంగా సుప్రభాత సేవను నిర్వహించారు సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి పట్టు పితాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్యకళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ దన్నుల మధ్య అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణం నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించారు మంగళవారం కూడా స్వామివారి నిత్యాన్న ప్రసాదాన్ని సుమారు 3000 మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు స్వామివారిని పలువురు ప్రముఖులు భక్తులు దర్శించుకున్నారు.

## యువతకు క్రీడా సామగ్రి అందజేత



**ఆలేరు,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు మండలం శారాజిపేట గ్రామానికి చెందిన యువకుడు శనిగరం హరీష్ గ్రామ యువత క్రీడా అభివృద్ధి కోసం విశేషమైన సహాయం అందించారు.గ్రామ యువత క్రీడల్లో ప్రతిభ కనబరచి ముందుకు సాగాలని,ఆరోగ్యంగా మరియు క్రమశిక్షణతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఆయన తన వంతు బాధ్యతగా రూ.2,500 విలువైన వాలీబాల్ మరియు నెట్‌ను అందజేశారు.గ్రామంలో క్రీడా వాతావరణాన్ని అభివృద్ధి పరచడానికి యువతకు సరైన ప్రోత్సాహం అవసరమని భావించిన హరీష్ ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా చేపట్టారు.ప్రస్తుతం గ్రామ స్థాయిలో క్రీడలకు అవసరమైన సామగ్రి కొరత ఉండటంతో యువత ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ సహాయం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.క్రీడా సామగ్రి అందడంతో యువకుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.గ్రామ పెద్దలు మాట్లాడుతూ,యువత అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అబినందించారు.క్రీడల ద్వారా యువతలో ఐక్యత,నాయకత్వ లక్షణాలు,క్రమశిక్షణ పెంపొందుతాయని వారు తెలిపారు.శనిగరం హరీష్ చేసిన ఈ సహాయం గ్రామ యువతకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.శారాజిపేట గ్రామ యువత,క్రీడాకారుల తరఫున హరీష్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా గ్రామ యువతకు ఇలాంటి సహకారం అందించాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాహుల్, రాజు, అనిల్, సునీల్,శ్రీను,భరత్,నరేష్,రాకేష్ తదితరులు పాల్గొని హరీష్‌ను అభినందించారు.

# కన్నుల పండువగా శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధి లోని కనుముక్కుల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ 23వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారము దేవాలయ నిర్వాహకులు ,చైర్మన్ కోట పుష్పలత మల్లారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, క్యామ మల్లేష్, సినీ యాక్టర్ శివాజీ హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, కళ్యాణ కర్తలు, దేవాలయ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు గట్టు పాండురంగారెడ్డి, అధ్యక్షులు పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు కోట అజిత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నూకల లింగస్వామి యాదవ్, సభ్యులు రంగ మధు ,కోట భూపాల్ రెడ్డి, కోట సత్తిరెడ్డి, కట్కూరి శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల చారి ,మదన్మోహన్ రెడ్డి,



రంగారెడ్డి ,నవీన్, తిరుమలేష్ యాదవ్, రాములు ,పారిజాత ,భార్గవి, ఐశ్వర్య ,మంజుల, మాధవి , దేవాలయ ప్రధాన అర్చకులు వంశీ కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాంబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన మిట్టపల్లి రాంబాబు అకాల మృత్యుహరణం తీవ్ర భయానకమని తన తోటి చిన్ననాటి స్నేహితులు తీవ్ర మనోవేదనను వ్యక్తం చేశారు. జన్మనిచ్చిన వృద్ధ తల్లిదండ్రులకు, ఎదిగిన తన ఇద్దరు పిల్లలకు బాసటగా నిలవాల్సిన ఈఆపన్న సమయంలో ఏమీ తెలియని తన అర్ధాంగిపై బాధ్యతలు పెట్టి తిరిగిరాని లోకాలకు వెళ్లిన ప్రియ నేస్తం కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటామని తెలుపుతూ వారి కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన్నట్లు తెలియజేశారు. రాంబాబు కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుతూ ముందుగా రాంబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సినర్జీ ఫెస్టిసైడ్స్ అధినేత సుందరి వీరభాస్కర్, ఏడిఇ తాటికొండ కిరణ్, డా. బోలిశెట్టి రమేష్, గొపగాని శ్రీధర్, క్రియేటర్ జల్లా శ్రీనివాస్, ఆర్టీసీ కండక్టర్ కటారు భాగ్య రావు, మాజీ సర్పంచ్ నంది పాటి సైదులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోకల వెంకటేశ్వర్లు, మచ్చ కృష్ణ, చందా గోపిరెడ్డి, బాల్తూ అజయ్, నేలపట్ల శ్రీనివాస్ లు, కుక్కడపు నర సింహారావు, 108 శ్రీనివాస్, తిపిరిశెట్టిశోభ, పి.పద్మ, సులోచన, ఉమా వతి, జె. పద్మ, ఎన్. శోభ, కాంపౌండర్ రాములు, బొలిశెట్టి నాగేంద్రబాబు, పత్తిపాక శోభన్ బాబు, కానుగు వెంకన్న, పోట్ల రంగారావు, మామిడి వెంకన్న తదితరులున్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



తుంగతుర్తి, మేజర్ న్యూస్: తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పదవ తరగతి 51 మంది విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష ప్యాడులను మరియు స్కేలులను సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అందజేసినారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ కీర్తిశేషులు శ్రీ ధర్మారపు ఉప్పలయ్య( మాజీ సర్పంచ్ రామానుజపురం మహబూబాబాద్ జిల్లా) 2 వ వర్ధంతి సందర్భంగా పేద ప్రజలకు సహాయం చేయాలనే వారి ఆశయాన్ని కొనసాగిస్తూ ధర్మారపు ఉప్పలయ్య జ్ఞాపకార్థం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అల్వాల ప్రవీణ్ కుమార్ ,మందడి కవిత , పిడి కొండగడుపుల యాకయ్య , పాఠశాల ఉపాధ్యాయులు గుజ్జ భాస్కర్ , సహదేవ్ , రాజు, కొండ పరశురాం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** సూర్యాపేట మున్సిపల్ కి సంబంధించిన ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా అని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం శ్రీ వేదాంత భజన మందిరం ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో 39 వ వార్డు కౌన్సిలర్ దంతాల సాయి ప్రియ, సందీప్, 23 వ వార్డు కౌన్సిలర్ వల్దసు లక్ష్మి, శ్రీను(రెబల్) తో పాటు వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. 24వ వార్షికోత్సవం సందర్భంగా ఈ దేవాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అనంతరం ప్రధాన అర్చకులు సింగరాచార్యులు మాట్లాడుతూ. 24వ వార్షికోత్సవం సందర్భంగా విచ్చేసిన అతిథులకు శేష వస్త్రాలతో చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు. అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాజశేఖర్, సామ అశోక్, సుమన్, అర్చకులు రాఘవాచార్యులు, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజ్,ధనంజయ, రవి, వీరవెల్లి రామ్మూర్తి, బజ్జూరి శ్రీనివాస్, శీల శంకర్, సత్యనారాయణ, వెంపటి నరేష్, రాచర్ల ప్రేమ్ లత, నకిరేకంటి హేమలత, గోదాదేవి పాల్గొన్నారు.

# పేద మహిళకు కుట్టుమిషన్ అందజేత



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** హుజూర్ నగర్ పట్టణంలో సాయిబాబా కళ్యాణమండపం నందు కుట్టుమిషన్ దాత ఐపీసీ ఊరే వెంకయ్య ధర్మపత్ని ఇందిరా దాతృత్వంతో తమ్మన సుజాత నాగేశ్వరరావు సహకారంతో పేదింటి కాకి హరిపిత మహిళకు జీవనోపాధి కోసం కుట్టు మిషన్ ఇవ్వటమైనది ఒ పేదింటి నరసింహులు కి 25 కేజీలు బియ్యము మరియు కూరగాయలు ఉచితంగా ఇవ్వటమైనది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ క రాలపాటి పాపారావు వాసవి క్లబ్ అధ్యక్షు వీర వెల్లి వెంకటేశ్వర్లు(కొండలు) ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు కోశాధికారి కాళంగి నరసింహారావు వాసవి వనిత క్లబ్ లెజెండ్ జోనల్ చైర్మన్ పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు అధ్యక్షులు పెనుగొండ రాజ్యలక్ష్మి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి వెచ్చ శ్యామల కోశాధికారి ఆరేటి వెంకటలక్ష్మి సాయిబాబా దేవాలయ అధ్యక్షుడు త్రిపుర మళ్ళ అంజయ్య కామిశెట్టి శేఖర్ ఉప్పలంచు సతీష్ బురుగు శ్రీనివాసరావు చేపూరి అనంత రాములు నరసింహారావు దయాకర్ ప్రవీణ్ పెండ్యాల నాని మట్టపల్లి శ్రీమన్నారాయణ బొగ్గవరపు రాదా గర్నె శ్రీనివాసరావు శ్రీదేవి వీరవెల్లి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల్లో గోపాలమిత్ర సేవలు భేష్



**కట్టంగూరు, మేజర్ న్యూస్:** కట్టంగూర్ మండలం పరిధిలో భాస్కర్లబావి గ్రామంలో పశుసంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచ్చిత గర్భకోశ వ్యాధి నిర్ధారణ శిబిరం గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి ప్రారంభించారు, పరీక్షలు నిర్వహించి 25 గేదెలకు 2 ఆవులకు నివారణ కోసం ఉచితంగా మందులు మరియు 25 దూడలకు నట్టల నివారణ మందు మరియు 120 పశువులకు గాలి కుంటు టికాలు పంపిణీ చేయడం జరిగింది జూ డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణ ద్వారా అధిక పాల దిగుబడి నిచ్చే మేలు జాతి దూడలను పొంది రైతులు ఆర్థికంగా అభివృద్ధి కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని అన్నారు మండల పశువైద్య ఆధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలు రైతులు వినియోగించుకోవాలని ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా పశుసంవర్ధక శాఖ సేవలు పొందవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి వార్డు సభ్యులు సూపర్ వైజర్ బండ సాయి గోపాలమిత్రులు చేరుకు శ్రీనివాస్ కావటి యాదగిరి సిబ్బంది పజ్జూరి రేణుక రైతులు బుచ్చిరెడ్డి మాధవ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డమోని చంద్రం యాదవ్ వర్ధంతి



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** తెలంగాణ ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డమోని చంద్రం యాదవ్ వర్ధంతిని మంగళవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరము ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లను పంపిణీ చేశారు. పోచంపల్లి,కొత్తగూడెం మార్గమధ్యలో ఉన్నటువంటి అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దొడ్డమోని సృజన్ యాదవ్, చింత కింది కిరణ్, సీత శ్రవణ్ ,వేముల సుమన్ గౌడ్ ,గుండు ప్రవీణ్, ప్రభాకర్ , నవభారత్ ,రామకృష్ణ,సాయి, ఈశ్వర్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జైనపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలి



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని జైనపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా వోల్టేజ్ సమస్య ఉన్నందున గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ సర్పంచ్ నక్కీర్తి హేమలత గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని కోరుతూసబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ మనోహర్ రెడ్డికి మంగళవారం గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొరిగాడి చంద్రమౌళి గౌడ్ గారు,పాలక వర్గ సభ్యులు బెజ్జంకి అమరేందర్ రెడ్డి, తమ్మగొండ గణేష్,దొడ్డి రజిత రమేష్ గారు ఉగ్గి నర్సింహులు,నక్కిర్తి రాధిక,మోతే కుమార్ సల్ల అనురాధ పాల్గొన్నారు.

# ఇంటర్,10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మంగళవారం రాష్ట సచివాలయం నుండి ఇంటర్ 10వ. తరగతి పరీక్లలు నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు,, ఎస్పీలు విద్యాశాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులు,ఆర్ టి సి అధికారులు, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్యదర్శులు,కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ. ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ ప్రథమ,ద్వితీయ పరిక్షలు వుంటాయని, 10వ. తరగతి వార్షిక పరిక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని, ప్రతి పరిక్ష కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం, వెలుతురు, సరిపడా పర్నిచర్ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు, పోలీస్ బందోబస్తు, ప్రశ్న ,జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మద్య పరిక్ష కేంద్రాలకు తరలించాలన్నారు.విద్యార్థులు పరిక్ష సమయానికి చేరుకునేలా, ఆర్ టి సి అధికారులు బస్సులు ఏర్పాటు చేయాలనిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ ఎస్పి లక్ష్మీనారాయణ,లతో కలిసి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ వీసీ అనంతరం ఇంటర్మీడియట్,ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్ని లైన్ శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలన్నారు .ఈ సంవత్సరం జిల్లా లో ఇంటర్మీడియట్ లో మొత్తం 28 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు గాను 12,813 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరుకానున్నారన్నారు . పదవ తరగతి పరీక్షకు 50 పరీక్షా కేంద్రాలు, 8933 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలికసదుపాయాలు కల్పించాలనిసంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తగిన ఫర్నిచర్, తాగునీరు, పారిశుద్ధ్యం, సరైన వెలుతురు, గాలి ప్రసరణ మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రత



విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.పోలీస్ శాఖ అధికారులకు పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సున్నితమైన కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల రవాణాకు అవసరమైన పోలీస్ ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని తెలిపారు.రవాణా శాఖ ద్వారా గ్రామీణ మరియు దూర ప్రాంతాల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన బస్సు సౌకర్యాలుకల్పించాలని ఆదేశించారు. వైద్యశాఖ పరీక్షాకేంద్రాలవద్ద ప్రథమ చికిత్స సదుపాయాలు, అత్యవసర సేవలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖలు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొ న్నారు. విద్యుత్ శాఖ పరీక్షల సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పారదర్శక నిర్వహణ కోసం ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, అదనంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ప్రత్యేక తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఇంటర్మీడియట్ అధికారి రమణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారులి

## ఏ ఒక్కరూ కంటి సమస్యతో బాధపడకూడదన్నదే ఎమ్మెల్యే లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జాజుల స్వామి గౌడ్.**



**మునుగోడు,మేజర్ న్యూస్:**మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్కరు కంటి సమస్యతో బాధపడకూడదన్నదే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జాజుల స్వామి గౌడ్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఈ నెల 22న ఎంఎల్ఏ తన క్యాంపు కార్యాలయంలో 12వ విడత ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.మండలంలోని జమస్తాన్ పల్లి గ్రామం నుంచి కొంత మంది లబ్ధిదారులు ఉచిత కంటి వైద్య పరీక్షలు చేయించుకోగా,అర్హులైన లబ్ధిదారులకు పంపించిన కళ్ళ అద్దాలను మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఏ సమస్య వచ్చినా అండగా నిలిచి సహాయ సహకారాలు అందిస్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మండల, గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అందుగుల నరసమ్మ యాదయ్య, వార్డు సభ్యులు జాజుల నాగమ్మ శంకరయ్య, పంతంగి నరసింహ, మేడి మౌనిక నరేందర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముంత యాదగిరి, ఆశ వర్కర్ నకిరకంటి లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ పగిళ్ల సైదులు, గ్రామస్తులు ముంత లక్ష్మయ్య, ముంత కృష్ణయ్య, జాజుల మారయ్య, నాతి నరసింహ, ముంత బిక్షం, పంతంగి వెంకన్న, జాజుల రవి, ముంత స్వామి, ముంత మహేష్, ముంత రవీందర్, ముంత బిక్షం, పగిళ్ల సత్తయ్య, పగిళ్ల వెంకటయ్య, జాజుల కృష్ణయ్య, ముంత లింగస్వామి, పగిళ్ల నరసింహ, పగిళ్ల మహేందర్, ముంత మారయ్య, పులేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి




**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆర్టీసీ కార్మికుల ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆర్టీసీ తెలంగాణ మజ్దూరి యూనియన్ రాష్ట్ర చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుడిగ మల్లయ్య, ఆర్టీసీ తెలంగాణ మజ్దూరి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుంకర శ్రీనివాస్, అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు హైదరాబాదులో జరిగే చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వందలాదిగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు ఆర్టీసీ కార్మికులను పట్టించుకోవడం లేదని అన్నారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తే దానిని మేము సక్సెస్ చేశామని అన్నారు. మా ఆర్టీసీ కార్మికుల బాధలను ప్రభుత్వానికి తెలియజేయడానికి తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు ఈరోజులక్షలాదిమందిగా తరలివస్తున్నారనిఅన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సంతకం తోనే మీ జీవితాల్ని మారుస్తామని చెప్పి ఇంతవరకు పట్టించుకోలేదని అన్నారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనం ఇస్తామని, ఆర్టీసీలో కాంట్రాక్టు పద్ధతి ఉండదని, 2017 పే స్కేల్, 2021 పే స్కేల్ ఇస్తామని, ఆర్టీసీ కార్మికులు ఎవరైనా చనిపోతే వాళ్ల పిల్లలకు జాబులు ఇస్తామని ఇచ్చారు కానీ వారిని కూడా ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలి కానీ ఇందులో ఏ హామీ కూడా అమలు చేయలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సారధ్య కమిటీ రాష్ట్ర కార్యదర్శి బెల్లి నరసయ్య యాదవ్, నల్గొండ రీసన్ కార్యదర్శి ఎస్ ఎస్ గౌడ్, ఎస్ భవాని, ఎం లక్ష్మయ్య, జి ఏకాంబరం, రమేష్, సాగర్, రేణుక, శ్రీనివాస్, ఉమాదేవి, లక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో యునాని హాస్పిటల్...!



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** శివన్నగూడలో ఉన్న ప్రభుత్వ యునాని హాస్పిటల్ శిథిలావస్థకు చేరుకుంది. గోడకు సిమెంటు పెచ్చులు ఓడిపోయి ఇది హాస్పిటలేనా అనే ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కొన్ని సంవత్సరాలుగా మరమ్మతు చర్యలు లేక శిథిలావస్థలో ఉంది. ప్రాచీన కాలంలో యునాని వైద్యం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. తాతల నాటి కాలంలో యునాని వైద్యం అంటే తెలియని వారు ఉండరు. మానవ శరీరానికి ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ కలిగించకుండా యునాని మందులు ఎంతగానో దోహదపడతాయని సంబంధిత వైద్యులు చెప్పుకొస్తున్న పరిస్థితి. ఎప్పుడూ ఏమవుతుందో అన్న భయాందోళనలో సంబంధిత వైద్యులు విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి యునాని హాస్పిటల్ నూతన భవనం నిర్మించి ప్రజలకు మరింత సేవలు అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం సూర్యాపేట పట్టణాన్ని ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దుతామని, అన్ని వార్డుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని సూర్యాపేట మునిసిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. సోమవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 10వ వార్డు యాదాద్రి గ్రీన్ లీవ్స్ సొసైటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి, 10 వార్డు కౌన్సిలర్ ఎంకటి శేఖర్ రెడ్డిని వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. 36వ వార్డు నుండి కౌన్సిలర్ గా గెలుపొంది చైర్ పర్సన్ గా ఎన్నికయ్యా, ముందుగా వార్డు ప్రజలకు రుణపడి ఉంటా, అన్ని వార్డులను అభివృద్ధి చేస్తానని తెలిపారు. శివారు ప్రాంత వార్డులను అభివృద్ధి చేయడంలో ముందుంటానని తెలిపారు. 10వ వార్డులో ఎలాంటి సమస్య వచ్చిన కౌన్సిలర్ ఎంకటి శేఖర్ రెడ్డి తెలియజేస్తే నా దృష్టికి తీసుకొస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్, కనుకు రేణుక, కనుక వెంకన్న, మాజీ సర్పంచ్ ముత్యాల సైదులు, యాదాద్రి గ్రీన్ లీవ్స్ సొసైటీ అధ్యక్షులు కప్పల రవీందర్ రెడ్డి, సెక్రెటరీ దామల విజయ్, గౌరవ సభ్యులు, జాయింట్ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## అంబటి వాగు వద్ద బస్సులు ఆపండి



**కట్టంగూర్, మేజర్ న్యూస్:** కట్టంగూర్ లో అంబటి వాగు రాంనగర్ వద్ద బస్సులు ఆపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అక్కడ 'రిక్వెస్ట్ స్టాప్' ఏర్పాటు చేయాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ కోరారు.మంగళవారం సర్పంచ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు కలిసి ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాంనగర్ స్టేజీ వద్ద బస్సులు ఆపకపోవడం వల్ల విద్యార్థులు, వృద్ధులు, మహిళలు కిలోమీటర్ల మేర నడవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా అధికారులు స్పందించి ఇక్కడ బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆర్.ఎం, సమస్యను పరి ష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచిగుండు రాంబాబు, కట్టంగూర్కార్యదర్శి వడ్లకొండ అశోక్,వార్డు సభ్యులు ఎరుకలశశికు మార్, ఏకుల సుజాతసైదులు,కళ్లెం నాగేశ్వరావు,పులకరం శీను పాల్గొన్నారు.